




# ఎరుపెక్కిన ఖమ్మం పురవీధులు




**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఎరుపెక్కిన ఖమ్మం పురవీధులు వ్యవసాయ కార్పోరేటీకరణను వ్యతిరేకిస్తూ, దున్నేవాడికే భూమి కావాలని, రైతులు– వ్యవసాయ కూలీల హక్కులను కాపాడాలని నినదిస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాల్గవ జాతీయ మహాసభ సందర్భంగా సోమవారం ఖమ్మంలో వేలాది మంది రైతులు, వ్యవసాయ కూలీలు, ఆది వాసీలు, గ్రామీణ పేదలు భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన కాన్ఫరెన్స్ గ్రౌండ్ నుంచి ప్రారంభమై ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ (రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న నగర్ )కాలేజీ గ్రౌండ్ లోకి ప్రవేశించే సమయా నికి నగరం మొత్తం ఎర్రజెండాల తో, పోరాట నినాదా లతో, సాంస్కృతిక ప్రదర్శనలతో ఉద్రూత లూగింది. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన రైతులు, కూలీలు, ఆది వాసీలు,మహిళలు, యువత ఎర్ర దుస్తులు ధరించి, చేతుల్లో ఎర్ర జెండాలు పట్టుకుని కదిలిన దృశ్యం రైతాంగ పోరాట ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. కళారూపాలతో పట్టణం మార్మోగింది. ప్రదర్శనలో అగ్రభాగంలో అరుణోదయ కళాకారులు కొమ్ము డాన్సులు, కోలాటాలు, డప్పు డాన్సులు, గొంగళి డాన్సులు, కోయ డాన్సుల తో ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభకు జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట రామయ్య అధ్యక్షత వహించారు. వ్యవసాయాన్ని రక్షించుకోవడం కోసం రైతు సంఘాలన్ని ఐక్యం కావాలి వేములపల్లివెంకట్రామయ్య కార్పొరేట్ శక్తులకు వ్యవసాయాన్ని అప్పగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాగిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రైతు సంఘాల అన్ని ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులను తుంగలో తొక్కింది అన్నారు. పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన కనీస మద్దతు ధరల చట్టం చేయకుండా రైతులకు ద్రోహం చేస్తుంది అన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు రాని కారణంగా ప్రతి సంవత్సరం 3 లక్షల కోట్లు రైతాంగం నష్ట పోతుంది





తరువాయి 2వ పేజీలో..

మొదటి పేజీ తరువాయి

అన్నారు. కార్పొరేట్ శక్తులకు శ్రమను కారు చౌకగా కట్టబెట్టడానికి చట్టంగా వ్యవసాయ కూలీలకు జీవనోపాధిగా ఉన్న మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి వీబీజీరామ్‌జి నీ తెచ్చిందని విమర్శించారు.





**వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి.. ఏఐకేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆశిష్ మిట్టల్**

వ్యవసాయ ఉత్పాదకాలపై కార్పొరేట్ ఆధిపత్యం, విత్తనాలు–ఎరువులు–విద్యుత్–యంత్రాల ధరల పెరుగుదల, మార్కెట్లపై కంపెనీల పెత్తనం, రైతుల అప్పుల భారం, వ్యవ సాయ భూముల ఆక్రమణ, బలవం తపు నిర్వాసితీకరణ, ఆదివాసీల అటవీ హక్కులపై దాడులు, గ్రామీణ ఉపాధిపై కోతలకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేయా లని డాక్టర్ ఆశిష్ మిట్టల్ పిలుపు నిచ్చారు. భూమి–నీరు–అడవులపై ప్రజల హక్కు కార్పొరేట్ సంస్థలు రియల్ ఎస్టేట్, భారీ గనుల తవ్వ కాలు, విద్యుత్ ప్రాజెక్టులు, రహదారులు, పారిశ్రామిక కారిడార్లు, డేటా సెంటర్లు, ఆర్థిక మండళ్ళు, భారీ ఆనకట్టలు తదితర ప్రాజెక్టుల పేరుతో గ్రామీ ణ పేదలు, దళితులు, ఆదివాసీల భూములు, నీటి వనరులు, అటవీ వనరులను ఆక్రమిస్తున్నాయని వీటి కి వ్యతిరేకంగా చర్చించి సమరశీల పోరాటాలు నిర్వహించాలని అన్నా రు. రైతాంగంపై మూడు వ్యవసాయ చట్టాలను రుద్దేందుకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన చారిత్రాత్మక రైతాంగ ఉద్యమాన్ని వక్తలు గుర్తు



చేశారు. ఆ ఉద్యమం లో రైతు కూలీల ఐక్యత, దీర్ఘకాలిక పోరాటం, త్యాగాల ఫలితం గా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసం హరించు కోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు. ఆ పోరాటంలో ఏఐకే ఎంఎస్ ముందు వరుసలో నిలిచి రైతాంగ ఉద్యమా నికి తన వంతు పాత్ర పోషించిం దని సభలో గుర్తు చేశారు. నిర్బం ధాలు, పోలీసుల లాఠీచార్జీలు, నీటి ఫిరంగులు, భాష్ప వాయు గోళాలు, కేసులు, రాజకీయ ఆరోపణ లను ఎదుర్కొం టూ రైతాంగ హక్కుల కోసం పోరాటం కొనసాగించామని మిట్టల్ తెలిపారు. జాతీయ నాయకులు



నిర్భయ సింగ్ మాట్లాడుతూ వ్యవసాయ ఆదాయం అనుగుణం గా పెరగడం లేదని, పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పు ల ఊబిలోకి నెట్ట బడు తు న్నా రని పేర్కొ న్నారు ఈ సభలో సుశాంత్ ఝా (బెంగాల్), వి.కోటేశ్వర రావు, వై.వి. చలపతి రావు, మండ ల వెంకన్న బండారు ఐలయ్య బిక్షపతి(తెలంగాణ), చిట్టిపాటి వెంకటేశ్వర్లు (ఆంధ్రప్రదేశ్), సెల్వ రాసు, స్టాలిన్ (తమిళనా డు),శంభు ప్రసాద్ (బీహార్), ధర్మపాల్, కేదార్ సభార్, దెబ్జిజిత్, రాబిన్ (కేరళ) తదితరులు ప్రసంగిం చారు. ఈ సభలో పరకాల అజ య్ అమ రుడు నాగన్న కుమారుడు అజయ్ పాడిన పాట సిడినీ ఆవిష్కరించారు

